తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
28 అక్టోబర్ 2025
పేజీలు : 8



## పోలీసు త్యాగాలను గుర్తించాలి

### ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పోలీసుల త్యాగాలను ప్రజలు గుర్తించాలని ఎస్పీ కె.నరసింహ అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రం లో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. ఈ క్యాండిల్ ర్యాలీ పీఎస్ఆర్ సెంటర్ నుంచి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ పోలీసు అమరవీరు ల సంస్మరణ కార్యక్రమాల్లో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పోలీస్ త్యాగాలను స్మరించు కుంటున్నారని తెలిపారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్నకుమార్, నరసింహ చారి, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పట్టణ ఎస్ఐలు శివతేజ, సురేష్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాటరీ ద్వారా పారదర్శకంగా

# మద్యం షాపుల కేటాయింపు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






**ఖమ్మం , అక్టోబర్ 27, (జనంసాక్షి) :** లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో మద్యం షాపులు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం స్థానిక సీక్వెల్ రిసార్ట్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి జిల్లాలో ఉన్న 116 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 18, ఎస్సీలకు 14, ఎస్టీ లకు 8 రిజర్వ్ చేయగా, మిగతా 76 షాపులను ఓపెన్ టు ఆల్ గా కేటాయించి, అన్ని షాపులకు లాటరీ ద్వారా కేటాయింపులు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 116 ఏ4 మద్యం షాపులకు గాను 4430 దరఖాస్తులు వచ్చాయని, అధికంగా గెజిట్ సీరియల్ నెం. 27 నకు 75, అత్యల్పంగా గెజిట్ నెం.లు 73, 75 లకు 24 చొప్పున దరఖాస్తులు అందినట్లు తెలిపారు. దరఖాస్తుదారుల సమక్షంలో ప్రతి షాపుకు లక్కీ డ్రా తీస్తూ, పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు ఖరారు చేశామన్నారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. లక్కీ డ్రాలో అదృష్టం వరించి, మద్యం షాపులను దక్కించుకున్నవారు నిబంధనలను అనుసరిస్తూ, లైసెన్స్ ఫీజు రూపేణా నిర్ణీత రుసుము చెల్లించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు, మద్దతుదారులు హాజరుకావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. వచ్చినవారికి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, మొబైల్ టాయిలెట్లు, వైద్య శిబిరం తదితర సదుపాయాల కల్పన చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా రిసార్ట్ తో పాటు, పరిసర ప్రాంతాల్లోనూ పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేశారు. మద్యం షాపుల కేటాయింపు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జి. జనార్ధన్ రెడ్డి, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. నాగేంద్ర రెడ్డి, సహాయ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి, ఎక్సైజ్ సిఐ కృష్ణ, ఎక్సైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్యూ న్యూస్ రిపోర్టర్ సతీష్ ని పరామర్శించిన

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



**కొండమల్లేపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఇటీవల క్యూ న్యూస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ రిపోర్టర్ ఆడెపు సతీష్ తండ్రి శనివారం రోజు రోడ్డు ప్రమాదంలో

మిగతా 3లో

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### చింతకుంట్ల వెంకన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**తుంగతుర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి)** రైతు సంక్షేమమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావులపల్లి, ఎక్స్ రోడ్డు తండా, గొట్టిపర్తి, గానుగు బండ, గుడి తండా, గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు, కాంగ్రెస్ ప్రజా పాలన తోటే రైతు రాజ్యం సాధ్యమవుతుందని అన్నారు. పదేండ్ల కాలంలో రైతులకు బిఆర్ఎస్ చేయని మేలు, పది నెలల్లోనే రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేతల్లో చేసి చూపించిందన్నారు. రైతుల కష్టసుఖాలు తెలిసిన రైతు ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అందుకే వరంగల్ వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధి సమక్షంలో రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామిని నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. దేశచరిత్రలో కనీవిని ఎరుగని విధంగా అన్నదాతలకు ఏక కాలంలో రూ. రెండు లక్షల వరకు పంట రుణాల మాఫీ చేసి రైతన్నల కళ్ళల్లో ఆనందం నింపిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం వరి ధాన్యం క్వింటాల్ కు ఏ గ్రేడ్ రకానికి రూ. 2,389, సాధారణ రకానికి రూ. 2,369 అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మద్దతు ధరతోపాటు సన్నరకాలకు అదనంగా క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇస్తుందని అన్నారు. రైతులు తమ పంటను తక్కువ ధరకు వ్యాపారులకు అమ్ముకొని నష్ట పోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ దయానందం, ఏపీఎం అశోక్, సి సీ లు రామయ్య, రమేష్, సీఎఫ్ నర్సింగ్ నాయక్, మండల సమాఖ్య అధ్యక్షురాలు జమున, కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ సింగ్, సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, గొట్టిపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు చిలకల వెంకన్న, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు వెంకన్న, రవీందర్, ఆయా గ్రామాల ఐకెపి నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉండడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు కనకయ్య, రాందాస్ నాయక్





**టేకులపల్లి, అక్టోబర్ 27(జనంసాక్షి):** ఇల్లందు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బానోతు రాంబాబు ఆధ్వర్యంలో ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వ్యవసాయ రైతులు పండించిన ఉత్పత్తుల కొనుగోలు కోసం ట్రేడర్స్ తో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథులుగా ఇల్లందు, వైరా ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, మాలోతు రాందాస్ నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్రంలో అతివృష్టి మూలాన రైతులు పండించిన పత్తి తదితర పంటలకు నష్టం వాటిల్లకుండా ప్రభుత్వ అండగా ఉంటుందని, రైతులకు న్యాయం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, అందుకు వ్యవసాయ మార్కెట్ ల ద్వారా పత్తి కొనుగోలుదారుల సీసీఐతో రైతుల ఉత్పత్తులను గిట్టుబాటు ధరలు కల్పిస్తూ కొనుగోలు చేయటమే ధ్యేయంగా ప్రభుత్వ కృత నిశ్చయంతో ఉందన్నారు. రైతులందరూ మనోవేదన చెందకుండా దళారుల మాటలు నమ్మి మోసపోకుండా, ప్రభుత్వ సూచనల మేరకు వ్యవసాయ మార్కెట్లో ఉత్పత్తుల అమ్మకాలు జరుపుకోవాలని రైతులకు సూచించారు. ఈ సమావేశంలో ఇల్లందు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బిజ్జా వెంకటేశ్వర్లు, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కీనేని సురేందర్రావు, ఇల్లందు సొసైటీ చైర్మన్ మెట్ల కృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్లు మాళోత్ బావుసింగ్, భుక్యా అశోక్, కుంజా వసంత రావు, బొళ్ళి రాజు, భుక్యా శివలాల్, జారె సమ్మక్క, గుగులోత్ గబ్రు, కుంజా వసంతరావు, వ్యాపారస్థుల అధ్యక్షులు జుకల్ కిషోర్, అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి



## శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మెన్ గా రిక్కల కొండారెడ్డి..

**హాలియా, అక్టోబర్ 27 జనంసాక్షి:** శ్రీ స్వయంభు సోమేశ్వర స్వామి దేవస్థానం పేరూరు గ్రామం ఆనుముల మండలం నల్గొండ జిల్లా దేవాలయ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం రెండవసారి రిక్కల కొండారెడ్డి దేవాలయ చైర్మన్ గా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ధర్మకర్తలుగా ఎడవెల్లి సునీత కొండూ జూసైదాచారి దుండిగల నరసింహ, చిన్నబోయిన శ్రీనివాస్, జానపాటి వెంకన్న రమావత్ పాండు నాయక్ ప్రమాణ స్వీకారం చేశారు.ఇట్టి కార్యమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ చైర్మన్ తుమ్మల శేఖర్ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, దేవాలయ కార్య నిర్వహణ అధికారి బి జ్యోతి , అర్చకులు, సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి ఎంపీడీఓ గా వంశీధర్ బాధ్యతలు స్వీకరణ



**మాడ్గులపల్లి (జనంసాక్షి):** మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో మాడ్గులపల్లి నూతన మండల పరిషత్ అభి వృద్ధి అధికారిగా జి.వంశీధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.గ్రూప్ - I ద్వారా నియమించబడిన వంశీధర్ ను మాడ్గు ల పల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను మండలంలోని 28 గ్రామ పంచాయతీలలో సక్రమంగా అమలు చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. మండలంలోని పంచాయితీ కార్యదర్శులు అధికారులు ప్రజాప్రతినిధులు మండల సమగ్ర అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు అందించి సహకరించాలని ఆయన కోరారు.



## పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శివాలయాలను కార్తీకమాసం మొదటి సోమవారం సందర్భంగా పరకాల మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ధర్మారెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. త్రికుటాలయంలో స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేసి నామేశ్వర, ఎరకేశ్వర స్వామి దేవాలయాలలో పూజలు చేశారు.ఉసిరి చెట్టు క్రింద కార్తీక దీపాలు వెలిగించి అర్చకులకు దీపదానం చేశారు.ఆమె వెంట మాలతి, రేణుక ఉన్నారు.

## బాలుడు అదృశ్యం



**చౌటుప్పల్ అక్టోబర్ 27 (జనంసాక్షి)** పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన సామల జ్యోతి భర్త చంద్రమౌళి దంపతుల కుమారుడు అజయ్ కుమార్ (14) ఈనెల 16న అదృశ్యమయ్యాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 16న ఉదయం జ్యోతి కిరాణా షాప్ లో తన వీధులకు వెళ్లాడు.ఆ సమయంలో కుమారుడు అజయ్ ఇంట్లోనే ఉన్నాడు. సాయంత్రం జ్యోతి పని ముగించుకుని ఇంటికి రాగా, కుమారుడు కనిపించలేదు. చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. ఎన్ని రోజులు గాలించిన ఫలితం లేకపోవడంతో ఆందోళన చెందిన జ్యోతి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మన్మధ కుమార్ తెలిపారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు సీఐ మన్మధ కుమార్

**చౌటుప్పల్ అక్టోబర్ 27(జనంసాక్షి)** అక్రమంగా మద్యం వికరిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ జి.మన్మధ కుమార్ సూచించారు. పట్టణ కేంద్రంలోని బెల్టు షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.అక్రమ మద్యాన్ని స్వాధీనంచేసుకున్నారు.అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముద్దం మల్లయ్య పై కేసు నమోదు చేసి అతని వద్ద నుండి కేకే 9 బాటిల్లు, ఓసి ఫుల్ 1, కింగ్ ఫిషర్ బీర్ -8 లను సీజ్ చేశారు.

## స్థానిక శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన సీఐ ప్రతాప్ లింగం



**మేళ్లచెరువు జనంసాక్షి :** మేళ్లచెరువు మండల కేంద్రంలోని దక్షిణ కాశీగా చెప్పుకునే శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక మాసంలో భాగంగా మొదటి సోమవారం పర్వదినము సందర్భముగా తెల్లవారుజామున నాలుగు గంటల నుండి స్వామివారికి అభిషేకాలు దర్శనం కోసం ఆలయానికి కోదాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ లింగం స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస మొదటి సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన వారు షాగం రెడ్డి శంబి రెడ్డి ధర్మపత్ని కోటేశ్వరమ్మ కోడె బిక్షపతి ధర్మపత్ని మల్లేశ్వరి నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమానికి సిఐ ప్రతాప్ లింగం ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎస్సై పి పరమేష్ ఆలయ కార్యనిర్వహణ అధికారి నాగేల్ల శంబిరెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ షాగం రెడ్డి శంబిరెడ్డి ఆలయ ప్రధాన అర్చకులు కొంకపాక శివవిష్ణువర్ధన్ శర్మ ధనంజయ శర్మ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడాలి

### ఎలాగూరి గోవిందు కల్లు గీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు

**తుంగతుర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి):** కల్లుగీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై గీత కార్మికులంతా ఏకమై తమ సమస్యల కోసం పోరాటం చేయాలని సూర్యాపేట జిల్లా కల్లుగీత కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగురి గోవిందు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మద్దెల నరసయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా నాలుగోవ మహాసభలో పాల్గొని మాట్లాడారు,కల్లుగీత వృత్తిపై ఆధారపడి దుర్భర జీవనాన్ని కొనసాగిస్తున్న గీత కార్మికుల సంక్షేమం కోసం ' గీతన్న బంధు' ప్రకటించి కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు, కల్లుగీత వృత్తికి అండగా నిలిచిన (కంఠ మహేశ్వరుడు) స్ఫూర్తితో కల్లుగీత కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడాలని అన్నారు, అమరుడు బొమ్మగాని ధర్మ బిక్షం, యన్ ఆర్ దాట్ల నాయకత్వంలో 1957లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో వేలంపాట విధానం రద్దుచేసి సొసైటీలు ఏర్పాటు చేయాలని మహిఫూజ్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చెట్టుపై హక్కు మాకు ఉండాలని భూస్వాములు ఆగడాలు అరికట్టాలని వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్లపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించినట్లు తెలిపారు. బహుళ జాతి కంపెనీల లిక్కర్ మరియు శీతల పానీయాల ఉత్పత్తుల దాటికి తట్టుకోలేక కల్లు అమ్మకాలు పడిపోయాయని, ఫలితంగా గీత వృత్తిలో ఉపాధి దొరకక బ్రతుకుతెరువు కోసం ఇతర పనులు వెతుక్కుంటూ పట్టణాలకు వలస బాట పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆసరా పెన్షన్లు, ఎక్స్గ్రేషియాతో సరిపెట్టకుండా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర కళ్ళుగీత కార్పోరేషన్ కు ప్రభుత్వం రూ.5 వేల కోట్ల బడ్జెట్ కేటాయించారని డిమాండ్ చేశారు. ప్రతి సొసైటీకి 5 ఎకరాల భూమి



ఇవ్వాలని, ఉన్న 560 జీవో అమలు చేయాలి లేదా కొనివ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గ్రామ పంచాయతీలలో చెట్లు గీత కార్మికులు ఉన్నచోట సొసైటీలకు అవకాశం కల్పించాలన్నారు.ప్రతి గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మాణంతో గీతన్న బంధు ప్రకటించి పాటు,10లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రూపు సొసైటీలు చేసుకున్న వారందరికీ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. అందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడగీత కార్మికులు అందర్నీ రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేసిందని దీనిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు,నూతనకల్, మద్దిరాల అధ్యక్షుడు తణుకు సైదులు గౌడ్, ఆకుల రమేష్,తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి చిర్ర నరేష్, గౌడ సంఘం నాయకులు తునికి సాయిలు, బుర్ర శ్రీనివాస్, గుండ గాని అంజయ్య, గడ్డం ఉప్పలయ్య, సూదగాని రాజయ్య, మారగాని వెంకటయ్య, వివిధ మండలాల నాయకులు కల్లు గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆత్మకూర్ (ఎస్ ) జనంసాక్షి :** రైతుల వ్యవసాయ పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని మరియు రేషన్ షాప్ లో సన్నబియ్యం నూటికి నూరు శాతం పంపిణి చేయాలని ఉద్దేశం తో అందరు సన్న రకాలు పండించాలని రాష్ట్ర ప్రభుత్వం క్వింటా కుమద్దతూ ధర గ్రేడ్ ఏ 2389/అదనంగా 500 రూపాయలు బోనస్ ఇస్తుందని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని ఆర్థిక భారం తగ్గించు కోవాలని ఏఈఒ పవన్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నశింపేటలో మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు ఈ సందర్భంగా రైతులకు తేమ లేకుండా ఆరబెట్టిన ధాన్యాన్ని విక్రయించుకొని మంచి లాభాలను పొందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏవో దివ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మూల యల్లయ్య, కాంపాటి సైదులు, బొడ్డు సైదులు, శీలం వెంకన్న, ములకలపల్లి వెంకన్న (అమీన్),ములకలపల్లి బుచ్చయ్య,కేంద్రం నిర్వాహకులు మధు,అమానీలు తదితరులు పాల్గొన్నారు.



## సాంస్కృతిక రంగ రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయండి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఈనెల 31వ తేదీన భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగా కార్యకర్తలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి సమావేశను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సంఘం జిల్లా కార్యాలయం లో రాష్ట్ర సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరుతూ 'గోడపత్రిక ' ను సంఘం బాధ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లా డుతూ శ్రమజీవుల సేదము నుండి వారి యొక్క కష్టాలను మర్చి పోవడానికి ఆట, ఆట, మాట పుట్టుకొచ్చిందని అన్నారు. సమాజంలో జరుగుతున్న అనేక అన్యాయాల పైన, పాలకుల మోసాల పైన, పేదలకు భూమి దక్కాలన్న, కూలీ పెరగాలన్న వ్యవసాయ కూలీలు సంఘటితంగా ఒక్కడి కావడానికి, పోరాడడానికి చేయడానికి అనేక రకాలైన పాటలు, నాటికలు, జానపద కళారూపాలు ఉపయోగపడ్డాయని అన్నారు. నేటి మనువాద సంస్కృతిని ఎదుర్కోవడానికి , పాలకుల మోసాలను మరింత అధ్యయనం చేసి వ్యవసాయ కూలీలను, పేదలను చైతన్యం చేయడానికి సాంస్కృతిక రంగం కీలకమని దానికోసం రాష్ట్రస్థాయి సమావేశం ఈనెల 31న భువనగిరి పట్టణంలో నిర్వహిస్తు న్నామని ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీ రంగంలో పనిచేస్తున్న సాంస్కృతిక రంగం కళాకారులు, రచయితలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలి నర్సింహ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, కొండపురం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేయటమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే మట్టా రాగమయి



**కల్లూరు అక్టోబర్ 27(జనంసాక్షి)** ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో రైతాంగం పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతులను ఆర్థికంగా బలోపేతం చేయటమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. సోమవారంకల్లూరు మండల పరిధిలోని,కొర్లగూడెం, లక్ష్మీపురం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజాదేవి పలువురు అధికారులతో కలిసిఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులు దళారులపై ఆధారపడకుండా చూడాలని ఆదేశించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు దళారులను నమ్మి తమ ధాన్యాన్ని తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోవద్దనిసూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, కల్లూరు మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు, కీసర మోహన రెడ్డి, ఆళ్లకుంట నరసింహారావు, ఉబ్బన రాంబాబు, బైర్ల కాంతారావు, వేము దినకర్, భూక్య కృష్ణ, గూగులోతు ప్రసాద్, ఐకెపి అధికారులు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రాంప్రసాద్ ఆయా గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తక్షణమే కాంటాలు ప్రారంభించాలి

### తాటికొండ సీతయ్య టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు



**తుంగతుర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి)** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 20రోజులు అవుతున్నప్పటికీ నేటికీ నిర్వాహకులు కాంటాలు ప్రారంభించక పోవడం వల్ల రైతాంగం ఇబ్బంది పడుతున్నారని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని బండ రామారం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతాంగంఅన్ని విధాలుగా తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు ఒకపక్క భారీ వర్షాలు మరోపక్క కొనుగోలు జాప్యం వల్ల రైతుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి అడుగడుగునా రైతులను మోసం చేస్తు న్నారని అందులో భాగంగా రైతులకు ఇస్తానన్న రైతుబంధు రెండుసార్లు ఎగవేశారని రుణమాఫీ పూర్తిగా చేయ లేదని అన్నారు. శ్రీరాంసాగర్ కాలువల్లో నీళ్లు సకాలంలో ఇవ్వనందున రెండు యాసంగి పంటలలో సగం పంటే చేతికి వచ్చింది అని అన్నారు. ఇన్ని విధాల నష్ట పోతున్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన ప్రభుత్వం కనీసం పండిన పంట కొనుగోలు చేయడంలో నైనా త్వరితగతిని చొరవ చూపాల్సిందని అలా కాకుండా ఇంకా జాప్యం చేస్తున్నారని ఇందుకు నిరసనగా బండరామారం గ్రామంలో ఐకెపి సెంటర్లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు.ఐకెపి సెంటర్లు ప్రారంభించిన పాలకులు ఇప్పటివరకు మిల్లులు అలర్ట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. మిల్లులు కేటాయించకపోవడంలో ప్రభుత్వం పూర్తినిర్లక్ష్యం కనబడుతుందని అన్నారు . స్థానిక శాసనసభ్యుడు సైతం కనీసం కొనుగోలు సెంటర్లలో ధాన్యం కొనుగోలు వెంటనే జరిగేలా సంబంధిత మంత్రితో మాట్లాడాల్సి ఉందని అన్నారు. అకాల వర్షాలతో కల్లం లో నోటి కాడికి వచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతు లు పడే భాదలు వర్ణనతీతంగా ఉన్నాయని అన్నారు. ఎప్పుడు వర్షం వచ్చి తడిసి పోతాయనే భయం గుప్పిట్లో రైతులు సతమతమవుతున్నారని అన్నారు. పాలకులు రైతుల పట్ల నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే మిల్లులు కేటాయించి కాంటాలు ప్రారం భించాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమం లో అకారపు భాస్కర్. కొల్లూరి మహేందర్. జటంగి బక్కయ్య. రేగటి రాములు, గడ్డం సూరయ్య, కోరుకొప్పుల ఉప్పలయ్య. వెంకన్న. యాకస్వామి. సోమన్న. మహిళా రైతులు పాల్గొని నిరసన తెలియ చేశారు.

## కల్లుగీత కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### సోషల్ మీడియా కన్వీనర్ బైరు రామకృష్ణ



**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):** కల్లుగీత కార్మిక సంఘం 4వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని రామన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ బైరు రామకృష్ణ గౌడ్ సోమవారం సోషల్ మీడియా వేదికగా పిలుపునిచ్చారు.సమస్యల పరిష్కార దిశలో ఈనెల 28 న చౌటుప్పల్ మండల కేంద్రంలో జరిగే గీత కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి గీత వృత్తి అని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కల్లుగీత కార్మిక సంఘం గీతా కార్మికుల పక్షాన నిరంతరం పోరాడుతుందని, తాటి చెట్టు మీద నుండి పడి మృతిచెందిన, శాశ్వత వికలాంగులకు10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, వృత్తి చేసేవారికి ద్విచక్ర వాహనాలు, సేఫ్టీ మోకులు, గీతన్న బీమా, ప్రతి సొసైటీ కి 5 ఎకరాల భూమి కేటాయించాలని, 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకిటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్యూ న్యూస్ రిపోర్టర్ సతీష్ ని పరామర్శించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

మరణించడంతో సోమవారం నాడు తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చరవాణి ద్వారా ఆదేపు సతీష్ తో మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగిందని ప్రమాదం గల కారణం అడిగి తెలుసుకున్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటానని అన్ని వేళలో అండగా ఉంటానాని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. త్వరలో తానే స్వయంగా వచ్చి కలుస్తానని ఆయన అన్నారు.

## 20 లక్షల ఇన్సూరెన్స్ భీమా చెక్ అందజేత

**ఆత్మకూర్ ఎస్ అక్టోబర్ 27 (జనంసాక్షి)** జీవిత బీమా ప్రతి ఒక్క కుటుంబానికి భద్రత కల్పిస్తుందని ఎస్బిఐ సూర్యాపేట రీజినల్ మేనేజర్ బి. అనిల్ కుమార్ అన్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన గుణగంటి మధు బైక్ ప్రమాదంలో చనిపోవడంతో అతని భార్య స్వప్నకి ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ వారి నుంచి 20 లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా పాలసీ తీసుకోవాలని.. ఎప్పుడు ఎం జరుగుతుందో ఎవరికి తెలియదని మనం ఉన్నా లేకున్నా జీవిత బీమా కుటుంబానికి భద్రత కల్పిస్తుందని అన్నారు. గునగంటి మధు రెండు సంవత్సరాల క్రితం సంవత్సరానికి ?1000 మాత్రమే బీమా చేశాడని కానీ ఆ వెయ్యి రూపాయల పాలసే ఈరోజు వాళ్ళ కుటుంబానికి 20 లక్షలు వచ్చేలా చేసిందని తెలిపారు. అతని ముందు చూపు వల్ల వాళ్ళ పిల్లలు ఇబ్బంది పడకుండా జీవిస్తారు అని అన్నారు. అనంతరం మధు భార్య స్వప్న కి 20 లక్షల రూపాయాల చెక్కు ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేల్స్ మేనేజర్ విద్యాసాగర్, ఆత్మకూర్ బ్రాంచ్ మేనేజర్ బి. సుమన్, ఎస్బిఐ జనరల్ ఇన్సూరెన్స్ సూర్యాపేట రీజినల్ మేనేజర్ విక్రం, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# దాతృత్వం చాటుకున్న ఆదివాసీలు

## వనవాసీ విద్యార్దులకు పాదరక్షల అందజేత




**చర్ల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** వనవాసీ విద్యార్దులకు పాదరక్షలను పంపిణీ చేసి దాతృత్వం ప్రదర్శించారు చర్ల మండలం దేవరాపల్లి ఆదివాసీ యువకులు. కనీస మౌళిక సదుపాయాలు లేని మారుమూల గ్రామాల నుండి వచ్చి విద్యనభ్యసిస్తున్న వారికి తమవంతు సహకారమందించి వారికి వెన్నుదన్నుగా నిలవాలనే ఉద్దేశంతో పాయం కృష్ణమూర్తి, మల్లం రాజుల నేతృత్వంలోని యువకుల బృందం విద్యార్దులకు వితరణ అందించడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వనవాసీ గౌరవ సలహాదారులు బివిఎస్ఎల్ నరసింహారావు మాట్లాడుతూ యువకుల ఆదర్శం పలువురికి మార్గదర్శకంగా ఉందన్నారు. కష్టించి పనిచేసిన నగదులో కొంత మొత్తాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి వారి స్పూర్తితో మరింత మంది పేద విద్యార్దుల చదువులకు అండగా నిలవాలని కోరారు. ప్రస్తుత సమాజంలో విద్యకు ఉన్న ప్రాముఖ్యత వెలకట్టలేనిదని అన్నారు. చదువుకున్న వారికే భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ విద్యపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్దులు దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టించి చదవాలని విజ్ఞప్తి చేసారు. క్రమ పద్దతిలో చదివితే భవిష్యత్ బాగుంటుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనంలోకి తీసుకోవాలని కోరారు. వనవాసీ విద్యార్థులు క్రమశిక్షణకు మారుపేరని, ఆ నమ్మకాన్ని నిలబెట్టేలా చదువులలో రాణించి సంస్దతో పాటు తల్లిదండ్రులు, ఉపాద్యాయులకు పేరు ప్రతిష్టలు తోసుకురావాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో వనవాసీ నిలయ కమిటీ అద్యక్షుడు తాటి పాపారావు, కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, ఉపాద్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, దేవరాపల్లి యూత్ సభ్యులు కల్లూరి నాగరాజు, నూప జగపతి రావు, తెల్లం సురేష్, శాంసన్, పాయం చంటి ఉబ్బా బాలకృష్ణ, వాగె రమేష్, పాయం సన్యాసి, మడకం తిరుపతిరావు పాల్గొన్నారు.

# ఘనంగా స్వచ్ఛ క్లీన్ కార్యక్రమం

### ఖమ్మం చరిత్రలో మునిపెన్నడూ లేని విధంగా ఏ నాయకుడు చేయని పనిడాక్టర్ తుమ్మల యుగేందర్ చేస్తున్నారు : తుపాకుల యలగొండ స్వామి



**ఖమ్మం,అక్టోబర్ 27 (జనంసాక్షి)** ఖమ్మంలోని ప్రముఖ చారిత్రాత్మక కట్టడమైన ఖిలా ప్రాంతం మొత్తం అనగా 37, 38, 39 మరియు 42 డివిజన్ల మొత్తం క్లీన్ ఖమ్మం స్వచ్ ఖమ్మం అనే నినాదంతో మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆదేశాను సారం సోమవారం స్వచ్ఛ క్లీన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. నగర పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి పాల్గొని స్వచ్ఛత కార్యక్రమంలో భాగమయ్యారు. ఆయన స్వయంగా స్థానిక ప్రజలతో కలిసి చెత్త సేకరించి, చెత్త బండ్లలో వేసి పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఈ సందర్భంగా యలగొండ స్వామి మాట్లాడుతూ మునిపెన్నడూ లేనివిధంగా ఏ నాయకుడు చేయని పని తుమ్మల యుగేందర్ చేస్తున్నారు అని "స్వచ్ఛత అంటే కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదు, ప్రతి పౌరుడి బాధ్యత," అని పేర్కొన్నారు. "మన ఇంటి ముందు, మన వీధి పరిశుభ్రంగా ఉంటేనే నగరం అందంగా ఉంటుంది. అందుకే ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో స్వచ్ఛతను అలవాటుగా చేసుకోవాలి అని ప్రజల భాగస్వామ్యం అవ్వాలని "ప్రజలు స్వచ్ఛత పట్ల చైతన్యంతో ఉండాలి. పరిశుభ్రత అంటే ఆరోగ్యం, ఆరోగ్యం అంటే అభివృద్ధి," అని మన చారిత్రాత్మకమైన ఖిల్లానును సుందరీకరణ చేయటానికి తుమ్మల యుగంధర్ నడు బిగించారు అని తుపాకుల యలగొండ స్వామి అన్నారు.

# ఉద్యోగాల భర్తీకై డిమాండ్..



**బూర్గంపాడు అక్టోబర్ 27 (జనంసాక్షి):** భద్రాది కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐ టి సి పి ఎస్ పి డి పరిశ్రమలో ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషను పెట్టి ఇప్పటికే సంవత్సరం గడిచినా ఇంకా పెండింగ్ లోనే ఉందని, కాలయాపన చేయకుండా ఉద్యోగాల భర్తీ వెంటనే చేపట్టాలని కోరుతూ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ కి ఐ ఎన్ సి వారి మిత్రపక్షాల ఆధ్వర్యంలో మెమొరాండమ్ అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి మిత్రపక్షాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనే రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు కోసం కార్మికులను మభ్య పెడుతూ ఆనాడు నోటిఫికేషన్ పెట్టి ఇప్పటికీ సంవత్సరం గడిచిపోయినప్పటికీ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం ఇది ముమ్మాటికి గుర్తింపు సంఘం ఎన్నికల స్టంట్ అని దీనికి వత్తాసు పలుకుతున్న మార్వాడి ముసుగులో ఉన్న కార్పొరేట్ యాజమాన్యం ఇకనైనా సిగ్గు తెచ్చుకుని వెంటనే ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంవత్సరం క్రితం గుర్తింపు సంఘం ఎన్నికల సమయంలో హడావుడిగా నోటిఫికేషను పెట్టారు. తరువాత '8లీ నెలలకు వ్రాత పరీక్ష నిర్వహించినప్పటికి ఇంతవరకు అర్హత సాధించిన వారి జాబితాను ప్రకటించక పోవడం అనేక అనుమానాలకు దారి తీస్తుందన్నారు. ఇలా చేయడం వల్ల యాజమాన్యంపై ఉన్న నమ్మకం పోతుంది. అసలు ఉద్యోగాల భర్తీ ప్రక్రియ ఉందా! లేదా? లేక ఎన్నికల సమయంలో కేవలం ఒక కార్మిక సంఘానికి లబ్ది చేకూరేటట్లు నోటిఫికేషను పెట్టారా? ఇలా రకరకాల సందేహాలు అన్ని వర్గాల కార్మికుల్లో నెలకొని ఉన్నాయన్నారు. ఇలాంటివి పారిశ్రామిక శాంతికి మరియు సంబంధాలకి మంచిది కాదని, దీనిని ప్రాధాన్య అంశంగా భావించి ఉద్యోగాల భర్తీ ప్రక్రియ వెంటనే చెపట్ట వలసినదిగా కోరుతున్నామన్నారు. లేదా జరిగే పరిణామాలకు మీరే భాధ్యత వహించవలసిందని యాజమాన్యాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐ యన్ టి యు సి మిత్రపక్షాల నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చీకటిలో మగ్గుతున్న గిరిజన వాసులు

## సిపిఐ ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో కు సమస్యలను విన్నవించిన గిరిజనులు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక పంచాయతీ, ఇరవండి పంచాయతీ పరిధిలోని శ్రీరాంపురం ఎస్టి కాలనీ చింత గుంపు గిరిజనులకు గత 25 సంవత్సరాలుగా కరెంటు లేక చీకటిలోనే మగ్గుతున్నారు. ప్రభుత్వం స్పందించి కరెంటు మంజూరు చేసినప్పటికి అక్కడ ఉన్న అటవీ అధికారులు కరెంటు స్తంభాలు వేయకుండా అడ్డుకుంటున్నారని గిరిజనులు అన్నారు. మీకు కరెంటు ఎవరు మంజూరు చేశారు, కాగితాలు మాకు చూపించండి అంటూ గిరిజనులను అటవీ శాఖ వారు బెదిరించుతూ అడ్డుకుంటున్నారని గిరిజనులు వాపోయారు. మేము పిల్లలతో చీకటిలోనే ఉంటున్నామని, పాములు, తేళ్లు మా మధ్యనే తిరుగుతున్నాయని, వాటికి భయపడుతూ ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని బతుకుతున్నామన్నారు. గిరిజనుల పరిస్థితి ఈ విధంగా వుండగా వారికి అండగా సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం ఐ టి డి ఏ పి ఓ రాహుల్ కి మా గ్రామానికి కరెంటు రాకుండా ఫారెస్ట్ వారు అడ్డుకుంటున్నారని, మా గ్రామంలో కనీసం ఆశా వర్కర్ కూడా లేరని ఐటీడీపీఓ కి వారి గోడును వెల్లబుచ్చుకున్నారు. పి ఓ వెంటనే స్పందించి మీ గ్రామానికి ఆశ వర్కర్, కరెంటు వచ్చే దానికోసం అధికారులతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సారపాక పట్టణ సిపిఐ కార్యదర్శి పేరాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరాంపురం ఎస్టి కాలనీకి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఐటీడీఏ పీవో దేనని అన్నారు. ఆ కాలనీలో ఉన్న ఇబ్బందులను పిఓ కి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపురం ఎస్టీ కాలనీ పెద్ద సోడే చంద్రయ్య, చింత గుంపు పెద్ద వేటి లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మ కమిటీ చైర్మన్‌గా మంగీలాల్ నాయక్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం





**టేకులపల్లి, అక్టోబర్ 27(జనంసాక్షి)** ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, డైరెక్టర్ లకు ప్రమాణ స్వీకార మహోత్సవ ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,వ్యవసాయ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా, మండల స్థాయి వ్యవసాయ అధికారులు,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు నాయక్ ఈ విశిష్ట కార్యక్రమానికి హాజరయ్యారు. అంగరంగ వైభవంగా ఏర్పాటుచేసిన ఈ ప్రమాణ స్వీకారోత్సవంలో చైర్మన్ తో పాటు, డైరెక్టర్లకు నియామకపు ఉత్తరువు పత్రాలను ఎమ్మెల్యేల చేతుల మీదుగా అందజేశారుటేకులపల్లి మండలానికి చెందిన గోల్య తండా నివాసి బోడ మంగీలాల్ నాయక్ ను ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్గా, అదేవిధంగా మండలంలోని శాంతినగర్ గ్రామానికి చెందిన చేతుల నాగేశ్వరరావుకు డైరెక్టర్ గా నియామకం జరిపినందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఇల్లందు డివిజన్ వ్యవసాయ సంచాలకులు గుగులోత్ లాల్ చంద్, బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, ఇల్లందు సొసైటీ చైర్మన్ మెట్ల కృష్ణ, గుండాల సొసైటీ చైర్మన్, టేకులపల్లి, ఇల్లందు వ్యవసాయ అధికారులు, ఏఈఓ లు, తాజా మాజీ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ డీ వెంకటేశ్వరరావు, తాజా మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఇల్లందు నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి పర్యటన విజయవంతం చేయండి

## మిరియాల వెంకటరమణ గుప్తా



**మధిర, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు సోమవారం మధిర పట్టణ డివిజన్ అధ్యక్షుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ... తెలంగాణఉప ముఖ్యమంత్రి వర్యులు, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదగా రేపు మధిర నియోజకవర్గం లో ఒకే రోజు రూ. 43 కోట్లతో వివిధ విద్యుత్ శాఖ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 11:30 నిమిషములకు మధిర పట్టణంలో రూ. 28 కోట్ల రూపాయల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు, మడుపల్లి లో మూడు కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వైరా రోడ్డు నందు జిలుగుమాడు సబ్ స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.
మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలోడివిజన్ కమిటీ సభ్యులు లిషేక్ జహంగీర్, బుల్లెద్దు రాజేంద్ర, బాణావత్ వెంకటరమణ నాయక్, షేక్ బాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోటా డేవిడ్, బండారు నరసింహారావు, మోదుగుబాబు, షేక్ రబ్బానీ, గౌసుద్దీన్, మైలవరపు చక్రి, గద్దల విజయ్, సువర్ణ కంతి రామకృష్ణ, నాగబోయిన రామారావు, సబ్జా ప్రసాద్ దోర్నాల సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రెండు గేదెలు మృతి



**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
విద్యుత్ షాక్ తో రెండు గేదెలు మృతి చెందాయి. ఈ ఘటన రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... కక్కిరేణి గ్రామానికి చెందిన కన్నెబోయిన నరసింహ తండ్రి శంకరయ్య మధ్యాహ్నం పశువులను మేపుతున్న సమయంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగడంతో షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాయి. రెండు గేదెలు ఖరీదు దాదాపు రూ. లక్ష 20 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. పాడి గేదెలు కళ్ళముందే విద్యుత్ ఘాతంతో మృతి చెందడంతో రైతు కన్నీరు పెట్టుకున్నాడు. విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి గేదెలకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని పలువురు అధికారులను కోరారు.

# మహమ్మద్ నగర్ రోడ్డుకు మోక్షం కల్పించండి



**చంద్రుగొండ, అక్టోబర్ 27( జనం సాక్షి ):**
చంద్రుగొండ మండలం తిప్పనపల్లి పంచాయతీ మహమ్మద్ నగర్ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతూ బీటీ రోడ్డు పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేఖా కాంతారావు అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మచ్చా నాగేశ్వర ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ బాద్షా కళ్లెం వెంకటేశ్వర్లు సయ్యద్ గఫార్మియా తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి అభివృద్ధి యూనిట్లను మంజూరు చేయండి



**చంద్రుగొండ, అక్టోబర్ 27(జనంసాక్షి):**
గిరిజన నిరుద్యోగ యువత కోసం ఉపాధి అభివృద్ధి యూనిట్లను మంజూరు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ను కలిసి మిడత పత్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దిశా కమిటీ సభ్యులు బొర్రా సురేష్ అందజేశారు. సోమవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్లో అర్హులైన లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేయాలని జిల్లా వ్యాప్తంగా పోడు భూముల్లో ఉన్న రైతులకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బచ్చలి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మధిర మండల పరిధిలోని మాటూరు మంజీత్ కాటన్ మిల్లో ఏర్పాటుచేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రానికి తీసుకొని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంబాబు, వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్ ,మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు
# పనులు వేగవంతం

- ఎమ్మెల్యే చొరవతో స్థలం ఏర్పాటు
- ఏర్పాట్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు
- స్థల సేకరణకు ఇరిగేషన్ అధికారుల సహకారం

**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం మొరంపల్లి బంజర మేజర్ గ్రామ పంచాయతీలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాట్లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చొరవతో వేగంగా జరుగుతున్నాయి. ఖరీఫ్ పంట కాలం దగ్గర పడుతున్నందున రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అగ్రికల్చర్ అధికారులకు స్థానిక ఎమ్మెల్యే ఆదేశాలను జారీ చేయడంతో అగ్రికల్చర్ అధికారులు ఏడిఏ తాతారావు బృందం స్థలం పరిశీలించి, జింకలగూడెం గ్రామం సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ పక్కన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు కూడా భాగస్వామ్యం కావడంతో ధాన్యం కొనుగోలు కేంద్రానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





# వారసత్వ శిల్పాలు,శాసనాలను కాపాడుకోవాలి

### మాటూరు, దెందుకూరు శిల్పాలని పరిశీలించిన పురావస్తు పరిశోధకుడు శివనాగిరెడ్డి

**మధిర అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మధిర పరిసరాల్లో ఉన్న అద్భుత శిల్పాలు, చారిత్రక కట్టడాలు, శాసనాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, సిఈఓ, డా. ఈమని శివనాగిరెడ్డి అన్నారు. మధిర మండలంలోని మాటూరు చెన్నకేశవాలయం, శివాలయం, పల్లె ప్రకృతి వనాల వద్ద గల సా.శ. 13వ శతాబ్ది (కాకతీయుల కాలం)కి చెందిన సూర్య, మహిషాసురమర్దిని, గణేశా, నంది, నాగదేవతల శిల్పాలు, శాసనాలను పరిశీలించి, స్థానికులకు వాటి చారిత్రక ప్రాధాన్యత వివరించి, అవగాహన కల్పించి, ఆలయ మండప స్తంభాలపై, ద్వారా శాఖలు, నంది శిల్పాలపై వేసిన రంగులు తొలగించి, ప్రాచీనతను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత దెందుకూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలోని కాకతీయుల కాలపు యోగిని, గణేశా, వీరభద్ర, భద్రకాళి, సూర్య, నంది విగ్రహాలను, శాసనాల్ని సందర్శించి వాటి గురించి కూడా స్థానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు, రైల్వే కోటేశ్వరరావు, గుర్రం రామారావు పాల్గొన్నారు.

# కోతుల బారినుండి మాఇళ్లను, మమల్ని రక్షించండి : ఎంపిడి ఓ కి మహిళలు పిర్యాదు..

**పెనుబల్లి, అక్టోబర్ 27(జనంసాక్షి)**
కోతుల బారి నుండి మమ్మల్ని,మా ఇళ్లను రక్షించాలని పెనుబల్లి మండలం పెనుబల్లి బీసీ కాలనీ మహిళలు సోమవారం ఎం పి డి ఓ అన్నపూర్ణకు రాతపూర్వకంగా పిర్యాదు చేశారు, రాత్రి పగలు తేడా లేకుండా కాలనీలో గుంపులు గుంపులుగా తిరుగుతూ మనుషులను కరవడంతో పాటు, ఇళ్లల్లోకి దూరిఆహార పదార్థాలతో పాటు, సామాన్లను చిందరవందర చేస్తున్నాయని తమ బాధను ఎం పి డి ఓ కి వివరించారు, విధుల్లో తిరగాలి అంటే కోతులకు భయ పడాలసి వస్తుందని కోతుల నివారణకు తగు చర్యలు తీసుకొని కోతుల బారినుండి కాపాడాలని పిర్యాదులో పేర్కొన్నారు.



# యువతను పీడిస్తున్న నిరుద్యోగ భూతం

## గేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐలో చేరిన యువకులు



**కారేపల్లి, అక్టోబర్ 27(జనంసాక్షి) :** యువతకు ఉద్యోగ ఉపాధి చూపాల్సిన పాలకులు ఆదిశగా ఆలోచించక పోవటంతో నిరుద్యోగంతో యువత పెడదారులు పట్టుతున్నారని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు సత్తెనపల్లినరేష్, జిల్లా కార్యదర్శి బద్దు మధు, సహాయకార్యదర్శి ఆదెర్ల వినయ్‌లు అన్నారు. సోమవారం గేటుకారేపల్లిలో ఆదెర్ల వినయ్ ఆధ్వర్యలో యువకులు డీవైఎఫ్ఐలో చేరారు. వీరికి డీవైఎఫ్ఐ నాయకులు సంఘ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ యువతకు విద్యా, ఉద్యోగం, ఉపాధి కోసం డీవైఎఫ్ఐ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. దేశభక్తిగల సంఘంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతను చైతన్యం చేయటంలో ముందుందన్నారు. రాజ్యాంగబద్దంగా క్రమశిక్షణతో ముందుకు వెళ్తున్న డీవైఎఫ్ఐ పట్ల యువకులు ఆకర్షితులు అవుతున్నారన్నారు.

**గేటుకారేపల్లి గ్రామ కమిటీ ఎన్నిక**

గేటుకారేపల్లిలో డీవైఎఫ్ఐ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుంట విజయ్, కార్యదర్శిగా కాకాటి పఅథ్వి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ నాగుల్ పాషా మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్ కుమార్, నాయకులు వేపె వంశీ, మేకల బాబు, చెంచు ఈశ్వర్, నాగవరపు చందు, ఉప్పెల అఖిల్, పెరిక ప్రేమ్ కుమార్, బాణాలపల్లి చందు, మఱ్రి రాకేష్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# గేటుకారేపల్లి సమస్యలపై ప్రజావాణిలో వినతి

**కారేపల్లి, అక్టోబర్27(జనంసాక్షి) :** కారేపల్లి మండలం గేటుకారేపల్లిలో వీధిలైట్లు, డ్రైనేజీ సమస్యపరిష్కారించాలని కోరుతూ డీవైఎఫ్ఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోమవారం మండల కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. రాత్రి సమయంలో వీధి లేట్లు లేక పోవటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిలో తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేక పోవటంతో వర్షపు నీరు ఇండ్లలో నిల్వ ఉండి వ్యాధులకు కారణమవుతుందని తెలిపారు. గేటుకారేపల్లిలో సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీవో పీ. శ్రీనినాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్ లను కోరారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్, నాయకులు గడ్డం దిలీఫ్, కాకాటి పృథ్వి , కుంట విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సిఐటియు జిల్లా మహాసభను జయప్రదం చేయండి

## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు

**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):** నవంబర్ 8న రామన్నపేటలో జరిగే సిఐటియు 4 వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. ఈ సభకు సంబంధించిన మహాసభల కరపత్రాలను సోమవారం మండల కేంద్రంలో పలు రంగాల కార్మిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల మూలంగా శ్రామిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. సంపద సృష్టి కారకులైన కార్మిక వర్గం హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ ప్రయోజనం కోసం దేశ స్వాతంత్రానికి పూర్వం నుండి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చి కార్మికుల యూనియన్ ఏర్పాటు చేసే హక్కును కూడా ప్రశ్నార్థకంగా మారుస్తూ ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచుతూ నష్టం చేసి అనేక అంశాలపై చర్చించి భవిష్యత్ లో కార్మిక వర్గ పక్షాన అనేక రంగాలను కలుపుకొని పోరాటాలు నిర్వహించుటకు జరిగే ఈ మహాసభలను పలు రంగలా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నకిరేకంటి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు బందెల భిక్షం, రోడ్డు ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అప్పం సురేందర్ , భవన కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగాల మారయ్య , హామాలి కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూడిద బిక్షం , భవన కార్మిక సంఘం మండల కార్యదర్శి బుడ్డ ప్రసాద్ నాయకులు వేముల సైదులు, కన్నెబోయిన నరసింహ , కట్ట కిష్టయ్య , గాదె చంద్రయ్య , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పురుగుమందు కలిపిన దుండగులు రూ.10 లక్షల నష్టం

**కారేపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** కారేపల్లి మండలం మాధారం చెరువులో గుర్తుతెలియని వ్యక్తులు పురుగుమందు కలిపిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. దీనికి సంబంధించి మత్స్యకారులు సోమవారం కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. మత్స్యకారులతో పడని వారు ఈ దుర్ఘటనకు పాల్పడి ఉంటారని బాధితులు తెలిపారు. చెరువులో చేపలు మృతితో రూ.10లక్షలు నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై బైరు గోపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పాము కాటుతో ఫోటోగ్రాఫర్ మృతి



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** పురపాలక కేంద్రానికి చెందిన చెక్క రమేష్ (34) పాము కాటు కారణంగా మృతి చెందాడు. ఈనెల 13న పొలంలో పనిచేస్తుండగా పాము కాటు వేయడంతో హైదరాబాద్ లోని సన్‌రైజ్, గాంధీ ఆసుపత్రు ల్లో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రమేష్ ఫోటోగ్రాఫర్‌గా పని చేసేవాడు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. ఈ సందర్భంగా మండల ఫోటోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు దోర్నాల గణేష్ నేతృత్వంలో సభ్యులు రమేష్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

## విద్యుత్ షాక్ కి గురై వ్యక్తి మృతి

### పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**చల్లమల్ల కృష్ణారెడ్డి.. సంస్థాన్ నారాయణ పురం. అక్టోబర్ 27. (జనంసాక్షి):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన చెన్నోజు రామాచారి ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మరణించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి విషయం తెలుసుకొని వారి మరణం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, గుజ్జ గ్రామంలో వారి భౌతికకాయాన్నికి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, భగవంతుణ్ణి పార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 25,000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు రాములమ్మ మృతి

### నివాళ్లు ఆర్పించిన నాయకులు



**కారేపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు చీమలపాడు చెందిన చెవుల రాములమ్మ(68) సోమవారం మృతి చెందారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు రాచబంటి పుల్లయ్య అత్తగారైన రాములమ్మ వయోభారంతో బాధపడుతున్న ఆమె తుడిశ్వాస విడిచారు. మృతదేహాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, మండల కార్యదర్శి కే.నరేంద్ర సందర్శించి నివాళ్లు ఆర్పించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ చీమలపాడు ప్రాంతంలో భూస్వాములకు వ్యతిరేకంగా,పోడు సమస్య, కూలి పెంపు పై జరిగిన పోరాటాలలో సీపీఐ(ఎం) కు అండగా ఉంటూ రాజీ లేకుండా వ్యవహరించారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు రాచబంటి పుల్లయ్య, మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, ఎర్రిపోతు భద్రయ్య,యనమనగండ్ల రవిబాబు, అజ్మీర శోభన్ బాబు, వల్లబోయిన కొండలరావు, భూక్య శ్రీను, మాలోతు హనుమ, వాంకుడోత్ రామకోటి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ బాకీ కార్డులు పంచుతూ

# బిఆర్ఎస్ పార్టీ వినూత్న నిరసన



**తుంగతుర్తి అక్టోబర్ 27 (జనంసాక్షి)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలతోపాటు 420 హామీలు నెరవేరుస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన అనంతరం రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా మోసం చేసిందని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులను వినూత్నంగా నిరసన తెలియజేస్తూ ప్రజలకు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం కోసం ఆరు గ్యారెంటీలు, అభయహస్తం కార్డులు ప్రజలకిచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంహాత్సరాలు పూర్తి కావస్తున్న ఏఒక్క గ్యారంటీ పూర్తి చేయకుండా ప్రజలను. రైతులను మోసం చేసిందని విమర్శించారు ఈ వినూత్న నిరసనకు ప్రజల నుండి పెద్ద ఎత్తున స్పందన లభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తునికి సాయిలు. గోపాగాని రమేష్. గునిగంటి యాదగిరి. కోరుకొప్పుల వెంకన్న. గడ్డం సోమేశ్. షేక్ జూనీ. కేతావత్ శంకర్ నాయక్. అకారపు భాస్కర్. చల్ల రమేష్ గోపాగాని వెంకన్న. తదితరులు పాల్గొన్నారు.

# సీఐటీయూ జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయండి

## సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం



**భువనగిరి, అక్టోబర్ 27 (జనంసాక్షి)**
నవంబర్ 08న రామన్నపేటలో జరిగే సీఐటీయూజిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు. తెలంగాణ మిషన్ భగీరథ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ ) జిల్లా జనరల్ బాడీ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను అధ్యక్షతన జరిగినది .ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన దాసరి పాండు,కల్లూరి మల్లేశం మాట్లాడుతూ రామన్నపేటలో జరిగే జిల్లా మహాసభలకు జిల్లా వ్యాపితంగా ఎంపిక చేయబడిన 400 మంది కార్మిక ప్రతినిధులు పాల్గొంటారని ఈ మహాసభలో రాష్ట్ర ,జాతీయ నాయకత్వం పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు.ఐక్యత - పోరాటం నినాదంతో ఆవిర్భవించిన సీఐటీయూ అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సీఐటీయూ అని తెలియజేశారు.నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మిక హక్కులను సజీవ సమాధి చేస్తుందని విమర్శించారు.8 గంటల కార్మికుల శ్రమ కాలాన్ని 12 గంటలు చేస్తూ లేబర్ కోడుల్లో పొందుపరిచారని రాష్ట్ర ప్రభుత్వం దానికి మద్దతుగా 282 జీవోను తీసుకొచ్చి 10 గంటల వరకు పని చేయాలని కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర చేస్తున్నారని వీటికి వ్యతిరేకంగా కార్మికులను ఐక్య పోరాటాలకు సిద్ధం చేయడం కోసం ,కార్మికుల సమస్యలు చర్చించడం కోసం ,భవిష్యత్ పోరాటాల నిర్వహణ కోసం నవంబర్ 08 న రామన్నపేట లో జరిగే సిఐటియు జిల్లా మహాసభల జయప్రదం కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు సి హెచ్ శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ సి హెచ్ మల్లేష్,జిల్లా ఉపాధ్యక్షులు ఉగ్గి బాలరాజు,కుమారస్వామి, చంద్రమౌళి, కర్రే సిద్దయ్య,జిల్లా సహాయ కార్యదర్శులు కంభంపాటి రమేష్,కృష్ణ,కోశాధికారి యం ప్రసాద్,నాయకులు ఉపేందర్, మహేష్,యాదగిరి, రవి,రమేష్, శేఖర్, కనకరాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ రామచంద్ర స్వామి ఆలయ శంకుస్థాపన చేసిన మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**చింతపల్లి, అక్టోబర్ 27(జనంసాక్షి)**
చింతపల్లి మండల పరిధిలోని మోదుగుల మల్లేపల్లి గ్రామంలో నిర్మించ తలపెట్టిన శ్రీ కూర్మ చల సీతాలక్ష్మణ హనుమాన్ సమేత శ్రీ రామచంద్ర స్వామి ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ . అనంతరం వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆనందం గా మెలగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మర్ల వెంకటయ్య, విజయరాంరెడ్డి, శ్రీనివాస్, రమేష్, మోతిరాం నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## గాంధీనగర్లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం

### ఎస్ ఐ మేడ ప్రసాద్



**బూర్గంపహాడ్ అక్టోబర్ 27 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గాంధీనగర్లో ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక ఎస్ ఐ మేడ ప్రసాద్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. యువత మంచి నడవడికతో మెలగాలని, హానికర పదార్థాలకు దూరంగా ఉండాలని, మంచి అలవాట్లతో మెలగాలని, మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై పోలీసు శాఖ తరఫున నిత్యం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యువత మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యసనాలకు బానిసలై తమ అమూల్య జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటివి తీసుకుంటే ఆరోగ్యంపై పడే హానికర ప్రభావాలతో పాటు ఆర్థిక నష్టాలు, సమాజంలో గుర్తింపు గౌరవం ఉండదని అన్నారు. డ్రగ్స్ నిర్మూలన కొరకు జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలన్నారు. మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ మేడా ప్రసాద్ తో పాటు ట్రైనీ ఎస్ ఐ డి వి సింగ్,వారి సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన మునుకుంట్ల శివకుమార్ గంజాయి రవాణా చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కె. భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ు ముక్తాపూర్‌కు చెందిన శివకుమార్ ఆదివారం బీదర్‌లో స్నేహితుడు సికిందర్ వద్ద నుంచి 80 గ్రాముల గంజాయి తీసుకున్నాడు. అనంతరం రైలులో భువనగిరి వచ్చి, అక్కడినుంచి ఆక్టివా బైక్‌పై ముక్తాపూర్ వైపు బయలుదేరాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం వాహన తనిఖీ సందర్భంగా పోలీసులు అతన్ని పట్టుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపారు.





# ఘనంగా కార్తీక సోమవారం పూజలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని పలు శివాలయాల్లో భక్తులు తెల్లవారుజాము నుండే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివున్ని దర్శించుకుని అభిషేకాలు నిర్వహించారు. పిల్లలమర్రిలోని శివాలయాలు,కాసరాబాద్ లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, తహశీల్దార్ రోడ్ లోని విశ్వనాథ స్వామి దేవాలయం, విద్యానగర్ చౌరస్తాలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయం, పాత బస్టాండ్ రోడ్ లోని సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.సంతోషిమాత దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీసత్య సాంబశివస్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.కార్తీక దీపాలను వెలిగించి, స్వామివారిని దర్శించుకున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : సీఐ ఎన్. వెంకటేశ్వర్లు

**O ఇంజమూరు లింగయ్య విగ్రహానికి నివాళులు O అమరవీరుల స్మారక ఉత్సవాలలో భాగంగా సైకిల్ ర్యాలీ**



**రామన్నపేట, అక్టోబర్ 27 (జనంసాక్షి):**
పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అని సీఐ ఎన్. వెంకటేశ్వర్లు అన్నారు.పోలీసు అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో సైకిల్ ర్యాలీని పోలీసు స్టేషన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. అమరవీరుల సేవల గురించి, వారు చేసిన త్యాగము, పోలీసు సంస్కరణల గురించి ప్రజలకు, పోలీసు వారికీ ఉన్న సంబంధాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అమరవీరుల స్మారక ఉత్సవాల సందర్భంగా లక్ష్మాపురం, శోభనాద్రిపురం చౌరస్తా లో ఉన్న 2006 లో ఆత్మకూరు పోలీసు స్టేషన్ నక్సలైట్ ఎటాక్ లో వీర మరణం పొందిన ఇంజమూరు లింగయ్య, హెూమ్ గార్డ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. వారి అమ్మ సూరమ్మ కు పండ్లు ఇచ్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్సై డి.నాగరాజు, ఏఎస్ఐ సురేందర్, సిబ్బంది రాంబాబు, కమలాకర్, స్వామి, లింగస్వామి, కవిత, మండల నాయకులు పృథ్వీరాజ్, అక్రమ్, బత్తుల కృష్ణ, పిట్ట రాంరెడ్డి, పులిపలుపుల వీరస్వామి,పున్న వెంకటేష్, నల్ల శ్రీను, జూనియర్ కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ బై ఎలక్షన్‌లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయం ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా జనం సాక్షి అక్టోబర్ 27**
జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ విజయం ఖాయమన్నారు. సోమవారం బోరబండ డివిజన్లో ఎమ్మెల్సీ కో టీ రెడ్డి ఆదేశాలతోరుకార్యకర్తలు విస్తృతంగా పర్యటించి కారు గుర్తు ఓటు వేయాలని గడప గడపకు ప్రచార నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అని రంగాలు విఫలమైందని విమర్శించారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చి ఏ ఒక్క ఆవిరి అమలు చేయలేదని పేర్కొన్నారు బి ఆర్ ఎస్ పార్టీ విజయం ఖాయమన్నారు.

